ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి నల్గొండ జిల్లా
మంగళవారం 01-09-2026 | పేజీలు :08

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నేతల దాడి

**నల్లగొండ , ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**




నల్లగొండ పట్టణంలో సోమవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శ్రీనగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నేతలు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, 25వ వార్డు కార్పొరేటర్ రాఖీ ఆధ్వర్యంలో పలువురు యువకులు క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మంత్రి భారీ కటౌట్, ఫ్లెక్సీలను లాగి నిప్పంటించారు. అనంతరం క్యాంప్ కార్యాల యంపై కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేసి నినాదాలు చేశారు.ఈ ఘటనకు సంబంధి చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శివరామిరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని ఇరువర్గాలను అడ్డుకు న్నారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తమిళనాడు సీఎం విజయ్ ని కలిసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**




చెన్నైలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టడీ టూర్ లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత తమిళనాడు సీఎం విజయ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి .తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అంశాలపై సీఎం విజయ్ తో చర్చించిన ఎంపీ.

## ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**

భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సిద్ధం చేసిన 120 ఇళ్లను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గారు గృహప్రవేశం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరిమితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం.. 1600 ఇళ్లని పూర్తి చేసాం..కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నాం. ప్రజల సమస్యలు మాకు తెలుసు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటాం. సాగునీరు, తాగునీటి కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.రూ.1,500 కోట్లతో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పార్టీ ఏదైనా పర్వాలేదు, ప్రజలందరూ మాకు సమానమే. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం.గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు.ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు" అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, హౌసింగ్ పీడీ చంద్రకళ,మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, 9వ వార్డు కౌన్సిలర్ నరసింహ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు



## మర్రిగూడలో 'దొంగల' బీభత్సం..

### గుప్తనిధుల తవ్వకాల కలకలం! కంటిమీద కునుకు లేని ప్రజలు.. నిఘా పెంచిన పోలీసులు

**మర్రిగూడ, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**

మర్రిగూడ మండల పరిధిలో గత కొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న దొంగతనాలు, గుప్తనిధుల తవ్వకాల ఘటనలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇళ్లు, ఆలయాలు, చివరకు రైతుల పొలాలను కూడా దుండగులు వదలకుండా దోచుకుంటూ యథేచ్ఛగా తమ హల్‌చల్ కొనసాగిస్తున్నారు.

**వరుస చోరీలతో ప్రజల్లో ఆందోళన..**

గొర్రెల కాపరి చాపల పెద్ద నర్సింహ దంపతులు పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు 7 తులాల బంగారం, 60 తులాల వెండిని పట్టుకెళ్లారు.చిలుకూరి యాదయ్య కుటుంబం వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళ్లగా, ఇంటి తాళాలు పగలగొట్టి 3 తులాల బంగారం, 12 తులాల వెండి, రూ.11,000 నగదు ఎత్తుకెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన గంజి శ్రీను ఇంట్లో బీరువా పగలగొట్టి చోరీ చేశారు అలాగే కొట్లగూడెం ఆంజనేయ స్వామి ఆలయంలోని గంటలు, దీపపు కుందులను దొంగిలించారు. కుదభక్ష్ పల్లిలో కందుకూరి యాదయ్య ఇంట్లో చొరబడి 2 తులాల బంగారం, 35 తులాల వెండి ఆభరణాలను దొంగిలించారు.రాంరెడ్డిపల్లిలో రైతు బేత వెంకటేష్ తోటలోని డ్రిప్



పరికరాలను ఎత్తుకెళ్లడమే కాకుండా, పంటపై క్రిమిసంహారక మందులు చల్లి 10 బత్తాయి చెట్లను ధ్వంసం చేశారు. అలాగే మర్రిగూడ మండల కేంద్రంలో ఒకరి జేబులో ఉన్న సుమారు ?5 లక్షల విలువైన 3 తులాల మంగళసూత్రం మాయమైంది. చౌరస్తాలోని ఒక కిరాణా దుకాణంలో నిత్యావసరాలు, నగదు చోరీ కాగా, సరంపేట తండా, తమ్మడపల్లిల్లో దొంగతనాలకు విఫల యత్నాలు జరిగాయి.

**గుప్తనిధుల తవ్వకాల కలకలం..**

తానేదారుపల్లి సమీపంలోని 'ఈర్లగుట్ట' ప్రాంతంలో రైతు వట్టికోటి మల్లయ్యకు చెందిన వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి గుప్తనిధుల కోసం భారీ గుంతలు తీసి, అనంతరం పూడ్చివేసిన ఆధారాలను రైతు గుర్తించారు. సర్పంచ్ నరసింహ సమాచారంతో ఎస్ఐ రాంబాబు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఇటీవల శివన్నగూడ రిజర్వాయర్ పరిసరాల్లోనూ (మిగతావార్త 2వ పేజీలో )

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**



కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కాలేజీలలో చదివే విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఫ్యాక్టరీ లలో పని చేస్తున్న వారి పై కూడా దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్టరీ లలో ఎంత మంది పనిచేస్తున్నారని, అందులో మన రాష్ట్రం, ఇతర రాష్ట్రం నుండి వచ్చి పని చేసే వాళ్ళు ఎంత మంది పని చేస్తున్నారని తెలుసుకోవాలని, ఫ్యాక్టరీ ల లో పని చేసే వారి పై నిఘా పెట్టాలన్నారు.యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల (మిగతావార్త 2వ పేజీలో )

## రామన్నపేటలో ప్రజావాణి

రామన్నపేట, ఆగష్టు 31(విజన్ ఆంధ్ర )



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 6 దరఖాస్తులు రెవిన్యూ భూమి సమస్యలు.వచ్చాయి, ఈకార్యక్రమంలో ఎంపిడీఓ, ఆవుల రాములు, రెవిన్యూ శాఖ, జూనియర్ అసిస్టెంట్ నిర్మల, ఎంపిఓ, రఫీ,మండల్ ఆఫీసర్, ఏడుకోండల్, ట్రాన్స్ కో, ఈఇ, కోటేశ్వరరావు, వెలుగు, ఏపిఎం, జానీ, ఎంఇఓ, సురేందర్ రెడీ, మెడికల్ ఆఫీసర్, ఎం,డాక్టర్ శివసాయి, హౌజింగ్, ఈఇ,కే, సురేష్,ఐసిడిఎస్, సూపర్ వైజర్, సుజాత,వెటర్నరీ, డాక్టర్, కే, జోస్న,ఉపాధి హమీ, ఏపిఓ, పున్న వెంటేశం,అధికారులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో బెల్ట్ షాపులను నిర్మూలించాలని ర్యాలీ

రామన్నపేట, ఆగష్టు 31(విజన్ ఆంధ్ర )



మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ షాపుల నిర్మూలనకై సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇడెంరాధ శ్రీనివాస్ మాట్లాడుతు,సెప్టెంబర్ 1 నుండి వెల్లంకి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మడం పూర్తిగా నిషేధించడం కొరకు గతంలో నిర్ణయం తీసుకున్నామని, ఆమెఅన్నారు. అఖిలపక్ష నాయకులందరూ ఏకతంతంతో గ్రామంలో ఎవరైనా మద్యం బెల్టు షాపుల ద్వారా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, సర్పంచ్ ఇడెంరాధ శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అఖిలపక్ష నాయకులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 6, 7 తేదీలలో ముత్యాలమ్మ ఉత్సవాలు

## సెప్టెంబరు 10న కనకదుర్గమ్మ జాతర

## ఈనెల 3న 'సల్లకుండ'తో ప్రారంభం

హుజూర్‌నగర్, ఆగష్టు 31(విజన్ ఆంధ్ర ):



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవాల తేదీలు ఖరారయ్యాయి. సోమవారం పట్టణంలోని రామాలయం సెంటర్లో ముత్యాలమ్మ జాతర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతర ఉత్సవాల నిర్వహణపై కమిటీ సభ్యులు, కుల పెద్దలు చర్చించి ముహూర్తాలను నిర్ణయించారు. ఈనెల 3వ తేదీ (గురువారం) పట్టణంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో 'సల్లకుండ' ఎత్తే కార్యక్రమంతో ఈ జాతర మహోత్సవాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం సెప్టెంబరు 6వ తేదీ (ఆదివారం) పెద్ద ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 7వ తేదీ (సోమవారం) చిన్న ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం జరగనుంది. చివరిగా సెప్టెంబరు 10వ తేదీ (గురువారం) కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. పట్టణ ప్రజలు, భక్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవార్ల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా విజయవంతం చేయాలని ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి

హుజూర్ నగర్, ఆగష్టు 31 (విజన్ ఆంధ్ర ):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ లో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో బీసీలు సుమారు 52 శాతం ఉన్నప్పటికీ, నామినేటెడ్ పోస్టుల భర్తీలో వారికి తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అత్యధిక జనాభా కలిగిన బీసీలకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కష్టపడి పనిచేస్తున్న బీసీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలను అణగదొక్కే విధానాలకు స్వస్తి పలికి, వారికి నామినేటెడ్ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని హితవు పలికారు.

**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి విజ్ఞప్తి ..**

ప్రత్యేకంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని, ఇక్కడి గ్రంథాలయ చైర్మన్ పదవితో పాటు దేవాలయ కమిటీల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కోరారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, కుమ్మరి, రజక తదితర బీసీ సామాజిక వర్గాలకు రాజకీయంగా తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. హుజూర్‌నగర్‌లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రముఖ నాయకులు సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఒట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కర్నే కృష్ణ, గంజి శివ, హనుమంత రావు, నిమ్మనగోటి శివకుమార్, బండి నాగేశ్వరరావు, కర్నే వెంకటేశ్వర్లు తదితర బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ భాస్కర్

యాదగిరిగుట్ట, ఆగష్టు 31 (విజన్ఆంధ్ర)



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పాత గుండ్లపల్లిలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సరదా కోసం, స్నేహితుల ఒత్తిడితో మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడొద్దని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్యమైన అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఆందోళన, నిరాశ, ఏకాగ్రత లోపం, ప్రవర్తనలో మార్పులు వంటి మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యసనం విద్య, ఉద్యోగం, భవిష్యత్తు అవకాశాలను దెబ్బతీయడంతో పాటు కుటుంబాలకు ఆర్థిక, సామాజిక, మానసిక ఇబ్బందులను కలిగిస్తుందని వివరించారు. డ్రగ్స్ వైపు ప్రోత్సహించే చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాల వ్యసనానికి గురైతే కుటుంబ సభ్యులు, వైద్యులు, పునరావాస నిపుణులను సంప్రదించి తగిన చికిత్స, సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ యాదయ్య, పోలీసు సిబ్బంది, గుండ్లపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో 'దొంగల' బీభత్సం..



గుప్తనిధుల తవ్వకాలు కోసం తిరుగుతున్నారని కొంతమంది అను మాని తులను పోలీసులు బైండోవర్ చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

**విద్యుత్ తీగల ముఠా అరెస్ట్..**

చింతపల్లి, మర్రిగూడ మండలాల్లోని వెంచర్లలో విద్యుత్ తీగలను దొంగిలిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 13 క్వింటాళ్ల అల్యూమినియం తీగలు, 1.80 లక్షల నగదు, కారు, ఆటో స్వాధీనం చేసుకున్నారు.

**వరుస చోరీలు కావు.. ఒక్క రోజే జరిగినవి:ఎస్ఐ రాంబాబు**

శివన్నగూడెం, ఖుదాబక్ష్‌పల్లి గ్రామాల్లో తాళం వేసిన ఇళ్లలో జరిగిన చోరీలు ఒకే రోజు చోటుచేసుకున్నాయని ఎస్ఐ రాంబాబు వెల్లడించారు. బాధితులు సుదీర్ఘ కాలం ఊళ్లలో లేకపోవడంతో ఆలస్యంగా గుర్తించి వేర్వేరు తేదీల్లో ఫిర్యాదు చేశారని, సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ ఘటనపై దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ కూడా క్రైమ్ సీన్‌ను పరిశీలించారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 3 ప్రత్యేక పోలీసు బృందాలను క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దించినట్లు తెలిపారు.

**పోలీసుల సూచనలు..**

1. ఊళ్లకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా ఇరుగుపొరుగు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలి.
2. ఇళ్లు, వీధుల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.
3. విలువైన నగదు, బంగారాన్ని లాకర్లలో భద్రపరుచుకోవాలి.
4. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసులను ఆశ్రయించాలి. ప్రజల భద్రతకు పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఎస్ఐ రాంబాబు భరోసా ఇచ్చారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలి

రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలనుచైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్ పై కళాశాలలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ తుక్యానాయక్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు మరో 15 రోజులు పొడిగించాలి

బీబీనగర్, ఆగస్ట్ 31 (విజన్ ఆంధ్ర)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ల దరఖాస్తు గడువును మరో 15 రోజులు పొడిగించాలని సోమవారం రోజున సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో సూపరిడెంట్ అంబటి శివకుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బందారు శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఆసరా పథకం కింద ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల మందికి నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించింది ప్రకటించి ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియను ఈనెల9 వ తేదీ నుండి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారన్నారు కానీ నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనుల ఒత్తిడి కారణంగా అనేక మంది వారి దరఖాస్తులు అందజేయ లేక పోయారన్నారు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాల నూతన పెన్షన్లు మంజూరు చేస్తున్నందున లక్షలాది మంది అర్హత కలిగిన పేదలు ఆసరా పెన్షన్ల కొరకు ఎదురు చూస్తున్న మరోవైపు కుల, ఆదాయ, ధ్రువీకరణ, పత్రాల కోసం అనేక మంది ఒకేసారి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం వలన సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఆన్లైన్ ప్రక్రి య పూర్తి కాకపోవడంతో అనేక మంది పెన్షన్లకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొంతమంది దరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగిన పేదలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేసి పెన్షన్ల దరఖాస్తు గడువును మరో 15 రోజులు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రకటించిన విధంగా వృద్ధులు, వితంతువులకు రూ. 4000/పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు సిపిఎం పట్టణ నాయకులు పంజాల జంగయ్య, చెట్టబోయిన కనకయ్య, కుంట్ల యాదిరెడ్డి, అంగడిసోమయ్య, గోకుల దుర్గయ్యతదితరులు పాల్గొన్నారు.

## అల్లాడి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్

**పెన్ పహాడ్, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర):**



సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్ లో, సమాజసేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గులకుంట లోని తెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గూడెపుకుంట తండా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తానుచేస్తున్న వృత్తికి న్యాయం చేస్తూ సంఘసేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ చేస్తున్నందుకు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ అవార్డు గ్రహీతకు పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, మండల విద్యాధికారి నకరేకంటి రవి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు కందుకూరి శివ శంకర్,రాపర్తి వీరేష్, దండుగుల ఎల్లయ్య,మేకల రాజశేఖర్, గోదేశి దయాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, ఎర్రంశెట్టి రవీందర్,జిల్లా మాజీ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య పెన్ పహాడ్ పి ఆర్ టి యు టి యస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్ , పెన్ పహాడ్ మండల కార్యవర్గ సభ్యులు,జిల్లా లోని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల భాద్యులు,జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘంఅధ్యక్షులు బెల్లంకొండ రామూర్తి గౌడ్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్,గోపగాని గిరి, గోపగాని సుధాకర్,గుణగంటి సురేందర్, తండ అంజయ్య, సూర్యాపేట గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు, సోదర సంఘాల భాద్యులు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్, డిటిఎఫ్ ఉపాధ్యక్షులు గరుడ ఆనంద భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు పానుగోతు అభినందనలు తెలిపినారు.

## నరేందర్ సేవలు ఆదర్శప్రాయం

**పెన్ పహాడ్ , ఆగస్టు 31( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులు బోల్లేదు నరేందర్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మండల విద్యాధికారి (ఎంఈఓ) నకిరేకంటి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన నరేందర్ దంపతులను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ.. నరేందర్ తన సుదీర్ఘ సర్వీసులో విద్యా రంగానికి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, సింగారెడ్డిపాలెం పాఠశాల విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత తోటి ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వ సేవ నుంచి విరమణ పొందిన నరేందర్ తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు కిరణ్, ఉప సర్పంచ్ మహేష్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎర్రం శెట్టి రవీందర్, కే.అంజయ్య, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు కందుకూరి శివశంకర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోదేసి దయాకర్, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్, జిల్లా నాయకులు అల్లాడి సత్యనారాయణ, కోనుగంటి గవాస్కర్ మామిడి వెంకన్న , వివిధ ఉపాధ్యాయ సంఘాల బాద్యులు భద్రా రెడ్డి , నాగయ్య , యాదగిరి , పాఠశాల ఉపాధ్యాయులు శిగ మహేశ్ పబ్బతి సరిత, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమర్, జిల్లా నాయకులు ఆనంద్ భాస్కర్, గణిత, ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యా యులు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలి

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**



యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలలోని వావిల్ల పెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామా బిటీ రోడ్డు కు నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆ గ్రామ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాదు లోని ఎమ్మెల్యే నివాసంలో రాజగోపాల్ రెడ్డిని కలిశారు. సుమారు 15 సంవత్సరాల క్రితం గొల్లగూడెం కు మెటల్ రోడ్డు వేశారని అది పూర్తిగా దెబ్బతిని పోయిందని.. గుంతలుగా ఏర్పడి రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. వర్షాకాలంలో గ్రామ ప్రజలు విద్యార్థులు వృద్ధులు అత్యవసర సేవలకు రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా ప్రమాదకరంగా మారుతుందని చెప్పారు. ప్రజల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని రాధా నగర్ తండా వెళ్లే బిటి రోడ్డు నుండి గొల్లగూడెం గ్రామ రోడ్డుకు నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. తొందర్లోనే రోడ్డు కు నిధులు మంజూరు చేయించి గొల్లగూడెంకు రోడ్డు వేయిస్తానని రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. నారాయణపురం మండలం తో పాటు నియోజకవర్గంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తానని ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి రోడ్డు బీటీ రోడ్డు ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నాననీ దాదాపు మెజార్టీ రోడ్లు కు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లోనే రోడ్ల పనుల నిర్మాణాలను ప్రారంభిస్తామని మిగిలిన రోడ్ల కూడా తొందరలోనే మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యయాదవ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వంగూరి సత్తయ్య యాదవ్, కత్తుల లక్ష్మయ్య,వంగూరి వెంకటేశ్ యాదవ్, వార్డు సభ్యులు వంగూరి శ్రీనివాస్ యాదవ్, వంగూరి జంగయ్య యాదవ్, యాదయ్య యాదవ్, లింగస్వామి యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, విష్ణు యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయాలపై దాడి ప్రజాస్వామ్యానికే మచ్చ

**మర్రిగూడ,ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంతో పాటు నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయం, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు జరిపిన భౌతిక దాడులను బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి నారోజు కుమారస్వామి తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో వివిధ రాజకీయ పార్టీల మధ్య భావప్రకటన స్వేచ్ఛ, భిన్నాభిప్రాయాలు సహజమని, వాటిని చర్చలు మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పరిష్కరించుకోవాలని ఆయన హితవు పలికారు. దాడులు, విధ్వంసాలకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు.రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు పాల్పడుతోందని, ఇది వారి అసహనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తలే ఇటువంటి చర్యలకు దిగితే సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ గడ్డపై ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ఈ దాడికి పాల్పడిన బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. దాడులు, బెదిరింపులకు బీజేపీ నాయకులు,కార్యకర్తలు భయపడరని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కుమారస్వామి స్పష్టం చేశారు.

## బట్టుగూడెం గ్రామంలో బోనాల సందడి

**బీబీనగర్, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర)**



బట్టుగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ సర్పంచ్ దాసమౌని లత శ్రీశైలం ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయానికి లైటింగ్ మైక్ సెట్ డప్పుల వాయిద్యాలతో ఘనంగా బోనాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసమౌని వెంకటేష్, వార్డు సభ్యులు రాసాల కల్పనా బసవరాజ్, కొత్త గోపాల్ దాస మౌని రమ కృష్ణ, కాసుల భార్గవి మహేష్ గ్రామ నాయకులు రసాల పోశయ్య, నర్ర మారయ్య, దాసమని కిషన్ సత్తయ్య , ఎం జంగయ్య, బి రామాంజనేయులు,ఎన్ విజయ్, ఎన్ కృష్ణ ,జి రాజు, పి గోపి గ్రామ పెద్దలు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న మల్లగారి శ్రీనివాస్

**బీబీనగర్, ఆగస్ట 31 (విజన్ ఆంధ్ర)**



పట్టణ కేంద్రంలోని శ్రీ బంగారు మైసమ్మ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు లో పాల్గొన్న ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ ఈ వేడుకలో బీబీనగర్ మాజీ ఎంపిటిసి టంటం భార్గవ్ ,బీబీనగర్ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు టంటం గణేష్ , ఎస్బీఎం యూత్ సభ్యులు మరియు బీబీనగర్ గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## కొత్తతాండా బీటీ రోడ్డు కోసం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**బీబీనగర్, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర)**



గుర్రాలదండి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 184లో కొత్తతాండా బీటీ రోడ్డునుంచి మూసీ వాగు వరకు ఉన్న రహదారికి సంబంధించిన రికార్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈరోజు జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ రహదారి కొత్తతాండా ప్రజలు, రైతులకు ఎంతో ముఖ్యమైనదని, వ్యవసాయ పనులతో పాటు నిత్య రాకపోకలకు ఈ మార్గాన్ని ప్రజలు వినియోగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రహదారికి సంబంధించిన సర్వే రికార్డులు, గ్రామపంచాయతీ తీర్మానం తదితర పత్రాలను పరిశీలించి, ప్రభుత్వ రికార్డుల్లో రహదారి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కోరారు.అలాగే రహదారి అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, ప్రజలకుశాశ్వత రహదారి సౌకర్యంకల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపి నాయక్ , మాజీ సర్పంచ్ లాలు నాయక్ , ఉప సర్పంచ్ శ్రీను , గ్రామ పెద్దలు కవి , భిక్ష, పంత, దరవత్ గణేష్ శివ నాయక్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల సమస్యను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, రహదారికి సంబంధించిన రికార్డులు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

## జలసిరి పనులను పరిశీలించిన స్టేట్ టీం

**నూతనకల్, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర)**



మండలంలో జరుగుతున్న వి బి జి ఆర్ ఏ ఎం జి జలసిరి పనులను సోమవారం స్టేట్ టీం పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను పరిశీలించి చూసి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫీసులలో, పాఠశాలలలో రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను ఏర్పాటు చేసుకోవచ్చు అని తద్వారా నీరును నిల్వ చేయవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మండల ఎం సి సి, మండల కంప్యూటర్ సెంటర్ ని తనిఖీ చేశారు.ఉపాధి పనుల పర్యవేక్షణ గురించి, వెజ్ స్పీకర్స్ డిమాండ్ చేయుట, ఫారం ఫాండ్స్ ,బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చేయూత పెన్షన్స్ గడువు చివరి దేవి తేదీ కావడంతో ఆన్లైన్ చేసే ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ టీం ఎస్ పి ఎం మురళి, పిడి డిఆర్డిఓ సన్యాసయ్య, అడిషనల్ పీడీ చంద్రశేఖర్, ఎంపీడీవో సునీత, ఎంపీఓ,ఏపీఓ,ఈసి,టిఏ లు, పిఎస్ లు, సి ఓ ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ వలీని పరామర్శించిన టీజెఏ జిల్లా అధ్యక్షుడు, షానూర్

**వలిగొండ, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రానికి చెందిన విజన్ ఆంధ్ర దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగేల్లి వలి తండ్రి నాగేల్లి రాములు ఇటీవలఅనారోగ్యంతో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, మీడియా అక్రిడెషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ బాబా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వము కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.వారితోపాటు టీజెఏ ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి యానాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 6 దరఖాస్తులు స్వీకరణ: ఎంపీడీవో

**వలిగొండ, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. మండల స్థాయిలోనే 6 ఫిర్యాదులు అందాయని వెల్లడించారు, ప్రజల సమస్యలను అధికారులు స్వీకరించి,వాటిని సంబంధిత శాఖల ద్వారా సత్వరం పరిష్కరించేలా చర్యలు ఉంటాయని ఎంపీడీవో తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పండగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం కేటాయించాలి

**మర్రిగూడ, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర ):**



నిరుపేదల రక్షణ కోసం, అన్యాయాలపై పోరాడి బహు జనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినమహానీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ అయినటువంటి పండగ సాయన్న ముదిరాజ్, గారి జయంతి మరియు వర్ధంతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి జీవో ఎంఎస్ నెంబర్ 84/పిఎస్సిఎం/2026 ప్రకటించడాన్ని యావత్ తెలంగాణ ముదిరాజ్ సమాజం హర్షిస్తుంది అందులో భాగంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుండి హైదరాబాద్ బైపాస్ మరియు నల్గొండ బస్టాండ్ నుండి క్లాక్ టవర్ వరకు ఈ యొక్క మహనీయుని విగ్రహాన్ని స్థాపించడానికి స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా పక్షాన కలెక్టర్ ను కోరడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ అనువైన స్థలం సూచించేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ ముదిరాజ్, చెన మోని రాములు ముదిరాజ్, దుడ్డు కృష్ణమూర్తి ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, కొరివి శంకర్ ముదిరాజ్, దోటి శ్రీను ముదిరాజ్ , బైరగోని శంకర్ ముదిరాజ్, పిట్టల నాగన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర):**



మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని మండల తహసీల్దార్ లావూరి మంగ పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట 'సిరి ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు.గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న రసాయనిక వ్యవసాయం వల్ల భూసారం తీవ్రంగా దెబ్బతిన్నదని, భూసారాన్ని తిరిగి పెంచాలంటే ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమని ఆమె స్పష్టం చేశారు. రైతులు కనీసం తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసమైనా తమకున్న భూమిలో అర ఎకరం లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి సాగు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ భూమి లేని వారు ఇళ్లలోని ఖాళీ స్థలాల్లో పెరటి తోటల ద్వారా కూరగాయలు సాగు చేసుకోవాలని కోరారు.భూసారాన్ని పెంచడానికి పశువుల పెంట, జీవామృతం, ఘనజీవామృతం, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని వివరించారు. అలాగే చీడపీడల నివారణకు ఆవు మూత్రం, ఆవు పేడ ద్రావణం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు, లొట్టపీస్ ఆకు కషాయాలు వంటి సహజ సిద్ధమైన ద్రావణాలను పిచికారీ చేయడం వల్ల సత్ఫలితాలు ఉంటాయన్నారు. "నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం.. పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అని భవిష్యత్ తరాలు క్షేమంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి అని పేర్కొన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్న సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ గోపయ్యను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.అనంతరం ఎంపీడీవో మల్సూర్, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ సిరి ఫౌండేషన్ గత నాలుగేళ్లుగా చేపడుతున్న రైతు చైతన్య కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్లకార్డులు చేతబూని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సేవ్ సాయిల్, ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత, అంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోలి మల్సూర్, పోలీస్ శాఖ వారు మరియు వివిధ శాఖల అధికారులు, లావణ్య, రెమిడాల దుర్గ ప్రసాద్, శ్రీనివాసరావు, ఆదర్శ రైతు కన్నెబోయిన రామారావు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హైమావతి, భాగ్యలక్ష్మి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య , రైతులు పాల్గొన్నారు.

## సామజిక సేవలో మెగావత్ చందు నాయక్ కు డాక్టరేట్

**మర్రిగూడ, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**




తెలంగాణ సరస్వతి పరిషత్ లో నిర్వహించిన సమావేశంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అండ్ స్ఫూర్తి అకాడమీ వారి నుంచి గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు.మర్రిగూడ మండలం అజ్జలాపురం గ్రామానికి చెందిన మేగావత్ చందు నాయక్ గత తొమ్మిది సంవత్సరాలుగా సామాజిక సేవ ప్రజా సంక్షేమం విద్యార్థుల హక్కులు గ్రామీణ అభివృద్ధి ప్రజా సంక్షేమం విద్యుత్ మంచినీటి సమస్యపై పేదరిక నిర్మూలన కోసం ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషిచేసిన సామాజిక సేవకు చందు నాయక్ కు అరుదైన గౌరవం దక్కింది ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అండ్ స్ఫూర్తి అకాడమీ వారి ఆధ్వరంలో ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసినారు. అజ్జలాపురం గ్రామానికి చెందిన శ్రీమతి మెగావత్ పరెంగ బాయి హార్య నాయక్ లకు రెండోవ సంతానంగా జన్మించాడు.చిన్ననాటి నుంచే విద్యార్థి దశ నుంచి సమాజ సేవ పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. సామాన్య ప్రజల సమస్యలను భావిస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.స్వామి వివేకానంద. మహాత్మా గాంధీ. జ్యోతిరావు పూలే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల ఆశయాల కు అనుగుణంగా వారి సిద్ధాంతాలను అనుసరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం కోసం గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. 2023 లో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా.మరియు 2024లో భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ గా పోటీ చేయడంతో పాటు గ్రామాలలో ఆర్టీసీ రవాణా సౌకర్యం లేని గ్రామాలకు ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించడం కోసం అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని . గ్రామంలో శ్రమదానంలో భాగంగా మురికి కాలువలు శుభ్రం చేయడం. రైతుల విద్యుత్ స్తంభాల సమస్యలు వీధి దీపాలు ఏర్పాటు చేయడం.మొక్కలు నాటడంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రభుత్వపథకాలకు దరఖాస్తులు చేసుకోవడంలో సహకరించడం. నిత్యం ఏ సమస్య ఉన్నా తను ముందుండి పరిష్కార మార్గం కోసం కృషి చేయడం ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి. సామాజిక కార్యక్రమాలను వివిధ పత్రికల ద్వారా సామాజిక మధ్యమాల ద్వారా గుర్తించిన. ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అండ్ స్ఫూర్తి అకాడమీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. డాక్టరేట్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నుంచి ప్రజా సమస్యలపై సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. ఇక ముందు ముందు కూడా రెట్టింపు బాధ్యతతో ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుట కోసం కృషి చేస్తానన్నారు.

## గాయాలతో పొలంలోకి వచ్చిన నెమలి అటవీశాఖ అధికారులకు అప్పగింత

**గరిడేపల్లి, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర**



గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక పొలంలో గాయాలతో ఎగరలేక నడుచుకుంటూ వచ్చిన జాతీయ పక్షి నెమలి కనిపించింది. రైతు మామిడి వీరమల్లు కౌలు చేస్తున్న పొలంలో నెమలిని గుర్తించిన ఆయన వెంటనే దానికి ఎలాంటి హాని కలగకుండా రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ సైదులు అక్కడికి చేరుకుని నెమలిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన నెమలిని రక్షించి అటవీశాఖ అధికారు లకు అప్పగించిన రైతు వీరమల్లును స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులు, పక్షులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు వాటిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుకుమార్, గోపి, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన గవ్వ రవీందర్‌రెడ్డికి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:



ఉద్యోగ జీవితంలో 35 ఏళ్లకు పైగా అంకితభావంతో సేవలందించి సహచర ఉద్యోగులు, ప్రజల మన్ననలు పొందిన భువనగిరి మండల సహాయక ఇంజనీర్ గవ్వ రవీందర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. భువనగిరిలోని వివేరా హోటల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సహచరులు, అభిమానులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గవ్వ రవీందర్‌రెడ్డి ఉద్యోగ బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించారని కొనియాడారు. గృహ నిర్మాణ సంస్థలో మూడు దశాబ్దాలకు పైగా వివిధ హోదాల్లో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా వాటి పరిష్కారానికి చొరవ చూపేవారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలోనూ రవీందర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉద్యోగుల హక్కుల సాధనకు అండగా నిలిచేవారని అన్నారు. సహచర ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ.. వారి సమస్యలను ఓర్పుగా విని పరిష్కరించేందుకు కృషి చేసేవారని గుర్తుచేశారు. తన అనుభవం, సేవాభావం, కర్తవ్యనిష్ఠతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. గృహ నిర్మాణ సంస్థ అభివృద్ధిలో రవీందర్‌రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కృషి సంస్థకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. పదవీ విరమణతో ఉద్యోగ బాధ్యతలకు మాత్రమే ముగింపు తప్ప.. సమాజానికి ఆయన అనుభవం, సలహాలు, సూచనలు ఎప్పటికీ అవసరమేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గవ్వ రవీందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో ముఖ్యతిథిగా జిల్లా పి డి అలివేలు, భువనగిరి గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్, రాష్ట్ర నాయకులు జె ఎస్ఆర్ మూర్తి, లింగయ్య గౌడ్, జె ఎస్ ఆర్ కుమార్, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎం రామచంద్రయ్య, రాజియొద్దిన్, జాయింట్ సెక్రటరీ రాజవర్ధన్ రెడ్డి డి ఈ లు, ఎ ఈ లు కౌన్సిలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సహచరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేపచెట్లకు త్రివర్ణ శోభ.. పూర్వ విద్యార్థి ఉదారత

పెన్ పహాడ్, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర):



పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న కొనియాడారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సింగం సునీత లింగరాజు సోమవారం పాఠశాల ఆవరణను సుందరీకరించేందుకు ముందుకొచ్చారు. ఆవరణలోని వేప చెట్ల మధ్య భాగంలో జాతీయ జెండా రంగులు వేయించడానికి ఆమె ?2,000 నగదును ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి వెంకన్న మాట్లాడుతూ.. దోసపహాడ్ గ్రామంలో అనేక మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం గర్వకారణమన్నారు. గ్రామంలోని యువకులు, ఉద్యోగస్తులు, దాతలు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయం అందించిన సింగం సునీత లింగయ్య కుటుంబానికి పాఠశాల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. కళ్యాణి, ఎ. విజయకుమారి, వై. వెంకన్న, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాలశ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రావణ మాస శోభను సంతరించుకుంది. శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి ఉదయం 8.00 గంటలకు నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత, నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పట్టు చీరతో దివ్యాభరణాలతో పుష్ప మాలికలతో అలంకరించి అష్టలక్ష్మి మంటపంలోకొలువుదీర్చారు.. అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పిం చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి విశేషంగా సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

## వినియోగదారుల రక్షణ చట్టం -2019 పకడ్బందీగా అమలు చేయాలి

భువనగిరి, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):



యాదాద్రి భువనగిరి జిల్లాలో వినియోగదారుల రక్షణ చట్టం -2019 ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంజ్యూమర్ ప్రొటెక్షన్ సెల్, వినియోగదారుల విజిలెన్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలని కోరారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నాణ్యత లేని వస్తువులు, ప్యాకింగ్ తినుబండారాలు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వినియోగ దారుల సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధి కొడారి వెంకటేష్ పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:




కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన, ట్రాఫిక్ డీఎస్ పి ప్రభాకర్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా లో రోడ్డు విస్తరణ మరియు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులన పనుల పురోగతి గురించి అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్డుపై ఆక్రమణలు జరగకుండా చూడాలని సూచించారు. మున్సిపాలిటీ అధికారులు రోడ్డు పై పశువులు నిద్ర పోతున్నాయని,పశువులు రోడ్ల పైకి రాకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రోడ్లు, భవనాల అధికారి సరిత,జిల్లా రవాణా అధికారి నరేష్,జాతీయ రహదారుల అథారిటీ అధికారులుపాల్గొన్నారు.

## కార్మిక నేత కామ్రేడ్ కామళ్ళ నవీన్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

నూతనకల్, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర)



కార్మిక నేత కామ్రేడ్ కామళ్ళ నవీన్ ఆశయ సాధన కోసం నేటి తరం కృషి చేయాలనిఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు పిలుపునిచ్చారు. కామ్రేడ్ నవీన్ అనారోగ్యంతో ఈ నెల 22 న మృతి చెందాడు. సంతాప వారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కామళ్ళ నవీన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా దేసోజు మధు మాట్లాడుతూ కామ్రేడ్ కామళ్ళ నవీన్ చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలను అలవర్చుకొని దోపిడి వ్యవస్థ రద్దు కావాలని ఆకాంక్షించి,పీడిత,తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం వారి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించారన్నారు. గడ్డిపల్లి కేంద్రంగా తన కార్మిక పోరాటాలను కొనసాగించాడని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ సాధన పోరాటంలో గరిడేపల్లిలో అన్ని పార్టీలను కలుపుకొని పోరాటాలు నిర్వహించిన దానిలో ముఖ్యపాత్ర పోషించారని, ఆయన త్యాగం మరువలేనిదని ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని కోరారు. ఆయన మృతి చెందటం పీడిత,తాడిత,జిల్లా కార్మిక పోరాటాలకు తీరనిలోటని, ఆయనకు విప్లవ జోహార్లు తెలియజేశారు. అదే విదంగా సెప్టెంబర్ 03న వెలిదండ గ్రామంలో తన సంతాప సభను కూడా జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో (ఏ.ఐ.కే.ఎం.ఎస్) మండల నాయకులు మందడి భూపాల్ రెడ్డి,ముండ్ల మల్లయ్య,సామ నర్సిరెడ్డి,గడ్డం శ్రీను,బాణాల వీరారెడ్డి,తోట్ల రమేష్ పులుసు సతయ్య,పిల్లి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**పెన్ పహాడ్, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర ):**




మండల కేంద్రంలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్ స్వయంగా ఈ తనిఖీల్లో పాల్గొని, నిబంధనలు పాటించని పలు వాహనాలను నిలిపివేసి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలు నాయక్ మాట్లాడుతూ... మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు.ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వయస్సు నిండని మైనర్లకు వాహనాలు ఇస్తే, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వారి తల్లిదండ్రులపైనే కేసులు నమోదు చేస్తామని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్సై బాలు నాయక్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాంపల్లిలో ప్రజావాణికీ ఏడు దరఖాస్తులు

**నాంపల్లి, ఆగస్టు, 31(విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఏడు దరఖాస్తులు అందినట్లు నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ తెలిపారు.ఇట్టి దరఖాస్తుల్లో వ్యవసాయ శాఖ నుంచి నాలుగు , మండల పరిషత్ నుంచి మూడు వివిధ శాఖల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు ప్రజల నుంచి స్వీకరించారు. ఇట్టి అర్జీలను పరిష్కరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తు గడువు పొడిగించాలి

**నాంపల్లి, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**



చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 31తో గడువు ముగియనుండగా, ప్రభుత్వం మరికొంత సమయం ఇవ్వాలని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. సోమవారం నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో ఇప్పటివరకు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించేలా దరఖాస్తు గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## యాదాద్రిలో వెలమ చౌల్ట్రీకి శంకుస్థాపన

**యాదగిరిగుట్ట,ఆగస్టు31(విజన్ఆంధ్ర)**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వెలమ చౌల్ట్రీ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో తానిపర్తి ప్రేమలత ప్రభాకర్‌రావు వెలమ చౌల్ట్రీ నిర్మాణానికి ఉదయం 10 గంటలకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.యాదాద్రి ట్రస్టుబోర్డు సభ్యుడు మణికొండ రాఘవేందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐవా అధ్యక్షుడు డాక్టర్ కె. పాపారావు సభాధ్యక్షత వహించారు. ఐవా పూర్వ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, చలిమెడ లక్ష్మీనరసింహరావు, యాదాద్రి ఈవో భవానీశంకర్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అఖిల భారత వెలమ సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల వెలమ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.చౌల్ట్రీలో నిర్మించనున్న గదులకు పలువురు దాతలు విరాళాలు ప్రకటించారు. కృష్ణమనేని పాపా రావు ట్రస్టు తరఫున వైష్ణవి, గుజ్జా యుగంధర్‌రావు, వుడుతల భాస్కర్‌రావు, నడిపల్లి వెంకటేశ్వర్‌రావు విరాళాలు ప్రకటించారు. యాదాద్రి క్షేత్రానికి వచ్చే వెలమ సామాజికవర్గ భక్తులకు వసతి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా చౌల్ట్రీ నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## డైనమిక్ ఎడ్యులీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న డాక్టర్ నాగరాజు

**రామన్నపేట, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర )**




గ్లోబల్ ట్రింఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ది పార్క్,హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన వరల్డ్ బిజినెస్ సమ్మిట్ 2026,థీమ్ – ఎంపవర్,ఎడ్యుకేట్ ఎలివేట్ లో రామన్నపేట నాగార్జున స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి 'డైనమిక్ ఎడ్యులీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు' జంగం సునీల్ కుమార్ రీజినల్ డైరెక్టర్ సీబీఎస్ఈ హైదరాబాద్ రీజియన్,ఐ ఎఫ్ ఎస్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, విద్యారంగంలో విశిష్ట సేవలకు,విద్యార్థులకు నైతిక విలువలు పెంపు,సమాజాభివృద్ధి వైపు అడుగులు వేసేలా కృషి చేస్తున్నందుకుగాను ఈ అవార్డు అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ, స్కిల్ బేస్డ్ విద్యాబోధన దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులకు చదువు పూర్తి చేసుకొని ఉద్యోగాలు పొందేలా స్కిల్స్ పెంపొందించాలని, ఆయన తెలిపారు.

## నివాళులర్పించిన భీల్యానాయక్

**పెద్దఅడిసర్లపల్లి ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర ):-**

పీఏ పల్లి మండల పరిధిలోని భీమన పల్లి గ్రామానికి చెందిన బోడ్డుపల్లి కలచారి మామగారైన దాసోజు బ్రహ్మ చారి దశదిన కర్మ అనుముల మండలం ముక్కముల గ్రామంలో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మ చారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో అజ్మపురం ఉప సర్పంచ్ దీపిక ఆంజనేయులు, ప్రదీప్,నారాయణ్ దాస్ వెంకన్న,అనిల్,ఐతరాజు శంకర్,రవి పగిడిమర్రి, రాజేష్ హరి నాయక్, జైపాల్ నాయక్, ప్రవీణ్,కుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డ్ ఎంపికైన యేకుల సురేష్

**కొండ మల్లేపల్లి, ఆగస్ట్ 31 (విజన్ ఆంధ్ర )**



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కి చెందిన సమాజ సేవకుడు, బహుజన నాయకులు, సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేకుల సురేష్ ప్రతిష్టాత్మక 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు'కు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం వేదికగా అకాడమీ జాతీయ కమిటీ యేకుల సురేష్‌కు అధికారిక ఎంపిక పత్రాన్ని మరియు పూలగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపింది. నల్గొండ జిల్లాకు చెందిన యేకుల సురేష్ ఎన్నో ఉన్నత విద్యలను అభ్యసించారు. గ్రాడ్యుయేషన్ తర్వాత న్యాయశాస్త్రంలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన యేకుల సురేష్, విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత పట్ల చైతన్య స్ఫూర్తితో పనిచేస్తూ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల భావజాల వ్యాప్తికి కృషి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ ద్వారా నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యేకుల సురేష్, అంబేద్కర్ బోధించిన "లక్ష్య సాధనకు విద్యే మూలం" అనే మార్గాన్ని నమ్మి ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, విధులపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సమతా సైనిక్ దళ్ వేదికగా, మరియు రాజ్యాంగ పరిరక్షణ నాయకులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. యేకుల సురేష్ అందిస్తున్న ఈ సేవా తత్పరతను పరిగణనలోకి తీసుకుని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆయనను ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించబోయే 'బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్' వేడుకలో ఈ అవార్డును అధికారికంగా ప్రధానం చేయనున్నారు. దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా మేధావులు, కవులు, రచయితలు మరియు ప్రతినిధులు హాజరయ్యే ఈ వైభవపేతమైన మహాసభలో యేకుల సురేష్‌ను ఘనంగా సత్కరించనున్నారు.యేకుల సురేష్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు సంఘాల నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**పెద్ద అడిసర్లపల్లి ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర )**



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గం లోని పీఏ పల్లి మండల పరిధిలోని పావురాల గట్టు పుట్టంగండి గ్రామాల రైతులు పోడు సాగు చేసుకుంటున్నా రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ మండలంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు దాదాపు 1180 రైతులు పోడు భూముల అక్కుపత్రాలు పొందినప్పటికీ ప్రభుత్వం నుండి రైతు భరోసా వంటి పథకాలు వస్తున్న రెవెన్యూ రికార్డులు నమోదు కానందున పీఏ పల్లి పరిధిలో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాక పోవడం వల్ల ప్రైవేటు అప్పులు తెచ్చి పది సంవత్సరాలు ఆర్థికంగా ఇబ్బందులు పడవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు బ్యాంకు రుణాల కొరకు అనేక సంవత్సరాలుగా చేసినప్పటికీ పోరాట ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసి రెవెన్యూ రికార్డులు భూ భారతి పోర్టల్ నమోదు చేయడం జరిగింది అయినా బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడం జరిగింది లీడ్ బ్యాంకు మేనేజర్ నల్గొండ గారితో మాట్లాడి బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు వి.మోతిలాల్ రైతులు భగవాన్ హరియ చంద్రు రవి తదితరు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**



కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 74 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 47, సర్వే ల్యాండ్స్ 5, ఉపాధి కల్పన 3, గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ 2, మున్సిపాలిటీ 2, ఎంపీడీవో లు 2, బీసీ వెల్ఫేర్ 2, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, సంక్షేమ, ఉద్యానవన, ఎల్.డి.యం , చేనేత మరియు జౌళి, మార్కెటింగ్, కోపరేటివ్, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, పాల్గొన్నారు.

## మర్రిగూడలో మండల స్థాయి క్రీడా పోటీలు

**మర్రిగూడ, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర ):**



మండలంలోని పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సెప్టెంబర్ 2, 3 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శారద ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక మర్రి గూడ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఈ పోటీలకు వేదిక కానుంది.సెప్టెంబర్ 2వ తేదీన సీనియర్ బాలురు, బాలికలకు, 3వ తేదీన జూనియర్ బాలురు, బాలికలకు పోటీలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని వివరించారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ విద్యార్థులను నిర్ణీత సమయానికి వేదిక వద్దకు తీసుకురావాలని కోరారు.

## నూతన పద్ధతులతో విద్యార్థులకు బోధించాలి

**నడిగూడెం, ఆగస్టు 31 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడిగూడెం, మునగాల మండలాల యూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎంఈవో వనం సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకున్న నూతన బోధనా పద్ధతులను తరగతి గదిలో విద్యార్థులకు సులభశైలిలో బోధించాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్లు ఆర్పీలు గా మౌలానా, శ్రీనివాస్, గురుస్వామి, రంజాన్ బేగం వ్యవహరించి ఉపాధ్యాయులకు బోధనాంశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నడిగూడెం, మునగాల మండలాల హిందీ భాషోపాధ్యాయులు, సీఆర్పీలు గురుస్వామి, గోవర్ధన్ పాల్గొన్నారు.

## మర్రిగూడలో గుప్తనిధుల తవ్వకాల కలకలం.. పొలంలో తవ్విన గుంతలను మళ్లీ పూడ్చేసిన ముఠా!

**మర్రిగూడ, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**



మర్రిగూడ మండల పరిధిలో గుప్తనిధుల తవ్వకాల వ్యవహారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తానేదారుపల్లి గ్రామానికి చెందిన రైతు వల్లికోటి మల్లయ్యకు చెందిన పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి గుప్తనిధుల కోసం భారీ గుంతలు తీసినట్లు వెలుగులోకి వచ్చింది.తానేదారుపల్లి సమీపంలోని 'ఈర్లగుట్ట' ప్రాంతంలో మల్లయ్యకు చెందిన వ్యవసాయ పొలం ఉంది. ఉదయం సమయంలో తన పొలానికి వెళ్లి చూసిన రైతుకు అక్కడ భూమిని తవ్వి మళ్లీ పూడ్చివేసిన ఆనవాళ్లు కనిపించాయి. గుప్తనిధుల కోసమే గుర్తుతెలియని దుండగులు ఈ రాత్రికి రాత్రే తవ్వకాలు జరిపి,అనంతరం ఆధారాలు లభించకుండా గుంతను పూడ్చేసి ఉంటారని గమనించిన సదరు రైతు వెంటనే గ్రామ సర్పంచ్ నరసింహకు సమాచారం అందించారు.

**రంగంలోకి దిగిన పోలీసులు..**

సర్పంచ్ సూచన మేరకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, మర్రిగూడ ఎస్ఐ రాంబాబు తమ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని, అక్కడ ఉన్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.?స్థానికుల నుంచి వివరాలు సేకరించిన పోలీసులు, గుప్తనిధుల కోసం ముఠాగా ఏర్పడి ఈ తవ్వకాలకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, దోషులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.ఈ తవ్వకాలతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

## బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం ..

**నల్లగొండ, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర**



జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో నుంచి వచ్చిన దాదాపు 34 మంది బాధితుల సమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధిత లకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.

## బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**పెన్ పహాడ్, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర):**



విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ, బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూక్య సక్రునాయక్ ఉద్బోధించారు. సోమవారం పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 43 మంది బాలబాలికలకు సర్పంచ్ చేతుల మీదుగా ఉచిత యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ ఎం భూక్య సక్రునాయక్ మాట్లాడుతూ.. పాఠ శాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతు కర్తవ్యంగా ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు నెమ్మాని సందీప్, ఉపాధ్యాయుడు ఎస్. బిక్షమయ్య, ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్లు పి. సుధా, ఐ. రాజేశ్వరి, పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత

**భువనగిరి, ఆగస్టు 31(విజన్ ఆంధ్ర):**



భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఆత్మీయ సత్కారం చేసి రాఖీ కట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలని పేదలకు అందించి పేద ప్రజల జీవితాలలో గుండెల్లో ఎమ్మెల్యే చిర స్థాయిగా నిలిచిపోతారని, మహిళలకు ఒక అన్నగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేకి ఒక చెల్లిగా రాఖీ కట్టడం ఎంతో ఆనందంగా ఉందని కౌన్సిలర్ తెలిపారు.

## నేపాల్ వరదల్లో చిక్కుకున్న సువాసిని రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 విజన్ ఆంధ్ర:**



నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సువాసిని రెడ్డి నేపాల్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ సంభవించిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఎల్బీనగర్‌లోని సువాసిని రెడ్డి నివాసానికి వెళ్లిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలసి పరామర్శించి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఎంపీ తెలిపారు.